# శైనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 107 | ఆదివారం 30 మార్చి2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY










## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

- వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్ధమే
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్

02



## హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు

భూ సేకరణకు వెనకాడకుండా రోడ్లు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 29:** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి మిగతా 2లో..

## రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

- ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం
- శుభాకాంక్షలు తెలిపిన గవ్నర్, సీఎం రేవంత్ రెడ్డి

02



## బీజేపీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

- బీఆర్ఎస్ హయాంలో బీసీలకు పెద్దపీట
- మోసం చేస్తే గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

03



03

## రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

సీఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ

03

# మయన్మార్‌లో మృత్యుఘోష

## వరుస భూకంపాలతో విలయం



- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు
- భారత్ సాయం
- ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం

**న్యూఢిల్లీ, మార్చి29:** మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్టులు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో మిగతా 2లో..



## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

03



## ఐన్యూస్ ఎండీ విచారణ

ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను ప్రశ్నించిన అధికారులు

03



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసులుబాటు

31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

03

# అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు



**హైదరాబాద్,మార్చి29 :** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి 11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌విఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు ఎన్‌విఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో మిగతా 2లో..





## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంట-

- శుక్రవారం రాత్రి భారీ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు
- గోగుండ అటవీ ప్రాంతంలో మావోయిస్టున్నట్లు సమాచారం
- 3 నెలల్లో 100 మందికిపైగా మావోయిస్టులు మృతి

03

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ

సన్నబియ్యంతో అదనంగా రూ.2800 కోట్ల భారం

నేడు సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం

పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సూర్యాపేట,మార్చి29:** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ మిగతా 2లో..

